నూతన పురపాలక మండలి సభ్యులు

స్వతంత్రుల సహకారంతో నెగ్గిన కాంగ్రెస్

మున్సిపల్ పగ్గాలు పట్టిన రజిత

వైఎస్ చైర్మన్‌గా హనుమంతు

ఇరు పార్టీల నుంచి ఇండిపెండెంట్లకు భారీ ఆఫర్లు

అధికార పార్టీకే జై కొట్టిన ఇండిపెండెంట్లు

చైర్‌పర్సన్ రజిత

వైస్ చైర్మన్ హనుమంతు

పరిగి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : తీవ్ర ఉత్కంఠ నడుమ కాంగ్రెస్ పార్టీ పరిగి మున్సిపల్ పీఠాన్ని దక్కించుకుంది.. 16వ వార్డు నుండి కాంగ్రెస్ కౌన్సిలర్‌గా గెలుపొందిన కుడుముల రజితను చైర్‌పర్సన్‌గా ఎన్నుకున్నారు... 3వ వార్డు నుండి స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించిన హనుమంతును వైస్ చైర్మన్ ఎన్నికయ్యారు. పురపోరులో కాంగ్రెస్ 8 స్థానాలు, బిఆర్ఎస్ 8 స్థానాలు కైవసం చేసుకోగా.. స్వతంత్రులు ఇద్దరు గెలుపొందారు. ఎవరికీ స్పష్టమైన మెజార్టీ రాకపోవడంతో హంగ్ ఏర్పడింది. చైర్మన్ ఎంపిక నేపథ్యంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు మున్సిపాలిటీ కేంద్రం వద్దకు భారీగా చేరుకోవడంతో కొంత ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సోమవారం మున్సిపాలిటీలో జరిగిన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో చైర్మన్, వైస్ చైర్మన్‌ను ఎంపిక చేశారు. 1వ వార్డులో గెలుపొందిన అక్కమ్మ, 3 వవార్డులో గెలుపొందిన హనుమంతు ఇద్దరు స్వతంత్రులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపడంతో పాటు ఎక్స్ అఫిషియో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఓటు హక్కు వినియోగంతో కాంగ్రెస్ సంఖ్యా బలం 11కి చేరింది. మెజార్టీ ఉండటంతో కాంగ్రెస్ పార్టీ నుండి చైర్మన్, వైస్ చైర్మన్లు ఎన్నికయ్యారు. మున్సిపాలిటీ పీఠం కోసం కాంగ్రెస్, బిఆర్ఎస్ తీవ్రంగా ప్రయత్నించాయి. ఎన్నో రాజకీయ మలుపుల అనంతరం కాంగ్రెస్‌కు మార్గం సుగమనం అయింది. చైర్‌పర్సన్ అభ్యర్థిగా కుడుముల రజితను స్వతంత్ర అభ్యర్థి హనుమంతు ప్రతిపాదించగా కౌన్సిలర్ అజాజ్ బలపరిచారు.

క్యాంపుల నుండి నేరుగా ప్రమాణస్వీకారానికి....

కాంగ్రెస్, బిఆర్ఎస్‌కు సమానంగా బలం ఉండటతో విజేతలైన ఇద్దరు స్వతంత్రుల మద్దతు తప్పనిసరి అయింది. భారీ ఆఫర్లతోపాటు, వైస్ చైర్మన్ పదవి ఇస్తామంటూ బుజ్జగించారు. చివరకు వారిద్దరూ నేరుగా క్యాంపు నుంచి కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారానికి చేరుకుని తమ మనస్సాక్షి ప్రకారం ఓటు వేయడంతో కాంగ్రెస్ మున్సిపల్ పీఠం అధిరోహించగా...వారిలో ఒకరైన హనుమంతును వైస్‌చైర్మన్‌గా ఎన్నుకున్నారు. మున్సిపల్ పీఠం దక్కించుకుని, ప్రమాణస్వీకారం కార్యక్రమం అనంతరం పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి , నూతన పురపాలక సంస్థ అద్యక్షురాలు కుడుముల రజిత, వైస్ చైర్మన్ హనుమంతు, కౌన్సిలర్లతో కలిసి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు..

నమ్మించి మోసం చేశారు

మద్దతిస్తే వైస్‌చైర్మన్ ఇస్తామని బాండ్ పేపర్‌కూడా రాశారు

న్యాయం చేయకుంటే ఆత్మహత్య చేసుకుంటా

పోలీస్టేషన్ ముందు బైఠాయించి కౌన్సిలర్ అక్కమ్మ నిరసన

కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తే వైస్ చైర్మన్ పదవి ఇస్తామన్నారని, ఓటు వేశాక మోసం చేశారని ఆరోపిస్తూ ఒకటో వార్డు స్వతంత్ర అభ్యర్థి అక్కమ్మ నిరసన వ్యక్తంచేశారు. పోలీస్ స్టేషన్ ముందు కుటుంబసభ్యులతో కలిసి బైఠాయించి నిరసన తెలిపారు.

వైస్ చైర్మన్ పదవి ఇస్తామంటూ బాండ్ పేపర్ రాసిచ్చి కూడా మాట తప్పారని ఆరోపించారు. తనకు న్యాయం చేయాలని లేదంటే ఆత్మహత్యకు పాల్పడతామని హెచ్చరించారు.

పోలీసు స్టేషన్ ముందు బైఠాయించి నిరసన తెలుపుతున్న కౌన్సిలర్ అక్కమ్మ

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



కుమార్తె అనన్యను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలుపుతున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్

అనన్యకు పట్టాభిషేకం

వికారాబాద్‌లో కొలువుదీరిన కొత్త పాలకవర్గం.. మున్సిపల్ చైర్‌పర్సన్‌గా గడ్డం అనన్య

చైర్‌పర్సన్‌గా బధ్యతలు స్వీకరించిన అనంతరం పాలకవర్గ సభ్యులతో గడ్డం అనన్య

వికారాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త : నూతనంగా ఎన్నికైన మున్సిపల్ వార్డు సభ్యులు సోమవారం ప్రమాణ స్వీకారం చేయడంతో ప్రత్యేక అధికారుల పాలనకు స్వస్తి పలికారు. ఈ నెల 13న మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్‌కు అత్యధిక స్థానాలు రావడంతో కాంగ్రెస్ అభ్యర్థికే చైర్మన్ పీఠం దక్కింది. వికారాబాద్ మున్సిపాలిటీలో మొత్తం 34 వార్డులు ఉండగా, 2 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. మిగతా 32 వార్డులకు ఎన్నికలు జరుగగా, ఈ ఎన్నికల్లో 16 స్థానాల్లో కాంగ్రెస్ గెలుపొందగా, 10 స్థానాలు బీఆర్ఎస్, 4 స్థానాలు బీజేపీ, ఏఐఎంఐఎం 1, స్వతంత్ర అభ్యర్థి 1 స్థానాలను కైవసం చేసుకున్నాయి. కాంగ్రెస్ ఏకగ్రీవం అయిన 1 స్థానాన్ని కలుపుకొంటే 17 స్థానాలు రాగా, బీఆర్ఎస్ నుంచి ఏకగ్రీవం అయిన అభ్యర్థి విజయలక్ష్మి కాంగ్రెస్‌లో చేరడంతో కాంగ్రెస్ స్థానాలు 18కి చేరాయి. స్వతంత్ర అభ్యర్థి మున్నూరు పుష్పలత సైతం కాంగ్రెస్‌లో చేరడంతో కాంగ్రెస్‌కు 19 స్థానాలు లభించాయి. దీంతో సోమవారం నిర్వహించిన ప్రమాణ స్వీకారోత్సవంలో 4 బీజేపీ కౌన్సిలర్‌లు మినహా, మిగతా 30 మంది కౌన్సిలర్‌లు మొదటగా ప్రమాణస్వీకారం చేశారు. తదనంతరం 17వ వార్డు కౌన్సిలర్‌గా గెలుపొందిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ కూతురు గడ్డం అనన్యను చైర్‌పర్సన్‌గా, 10వ వార్డు కౌన్సిలర్ అర్థ సుధాకర్‌రెడ్డి ని వైస్ చైర్మన్ గా సభ్యులు ఎన్నుకున్నారు. చైర్‌పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన గడ్డం అనన్య కు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మిగతా 2లో

అధికార పార్టీకి అధికారుల వత్తాసు : బిఆర్ఎస్ ధ్వజం

సోమవారం నిర్వహించిన కౌన్సిలర్లు, చైర్మన్, వైస్ చైర్మన్‌ల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి సంబంధిత శాఖ అధికారులు పక్షపాత ధోరణితో వత్తాసు పలికారని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్ అన్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్‌ల వాహనాలను ఎన్నికల అధికారులు, పోలీసులు లోపలికి అనుమతించారని తెలిపారు. కౌన్సిలర్‌తో పాటు స్పీకర్ బంధువులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులను సైతం నిబంధనలకు విరుద్ధం లోపలికి అనుమతించారని ఆరోపించారు.

చైర్‌పర్సన్‌లుగా ముగ్గురు నారీమణులే

ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి : వికారాబాద్ జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగురవేసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ జిల్లాలో సంపూర్ణ మెజార్టీ సాధించి చైర్‌పర్సన్ పీఠాలను దక్కించుకుంది. సోమవారం తాండూరు, వికారాబాద్, పరిగి, కొడంగల్ మున్సిపల్ చైర్మన్ల ఎన్నిక సజావుగా సాగింది. ఈ నాలుగింటిలో మూడు మున్సిపాలిటీలకు మహిళలే చైర్‌పర్సన్‌లుగా ఎన్నిక కావడం విశేషం. తాండూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ నుంచి గెలుపొందిన 19 మంది కౌన్సిలర్లను హైదరాబాద్‌లోని శిబిరం నుంచి నేరుగా

మాట్లాడుతున్న డిసిసి అధ్యక్షుడు ధారాసింగ్

పరిషత్‌లోనూ సత్తా చాటుతాం

డిసిసి అధ్యక్షుడు ధారాసింగ్ ధీమా

ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి : జిల్లాలో ఉన్న నాలుగు మున్సిపాలిటీలను హస్తగతం చేసుకున్న ఊపులో రాబోయే జిల్లా పరిషత్ ఎన్నికల్లోనూ స్వీప్ చేస్తామని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ధారాసింగ్ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో పీసీసీ సమన్వకర్త కరణం పురుషోత్తమరావు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మురళీకృష్ణగౌడ్, మహిపాల్ యాదవ్ పాల్గొన్నారు. దౌర్జన్యాలు, గుండాయిజం తమకు చేతకాదని ధారాసింగ్ అన్నారు. బీఆర్ఎస్ నేతలు చేస్తున్న గందరగోళ పరిస్థితులను ప్రజలు విశ్వసించబోరని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి, స్పీకర్ ప్రసాద్‌కుమార్, ఎమ్మెల్యేలు మనోహర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి అభివృద్ధిని కాంక్షిస్తున్నారని గుర్తు చేశారు. రెండేళ్లలో జిల్లా ఎంతో పురోగతి సాధించిందని తెలిపారు. ఆదర్శ జిల్లాగా మార్చాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నారని చెప్పారు. జిల్లాలో20 ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలను గెలుస్తామని ఆయన అన్నారు.



మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే శంకర్

అంకితభావంతో పనిచేస్తా

షాద్‌నగర్ నూతన చైర్మన్ బస్వం

షాద్‌నగర్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త : షాద్‌నగర్ మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు అంకితభావంతో పనిచేస్తానని నూతన చైర్మన్ అగ్గనూరు బస్వం అన్నారు. చైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో తాను కూడా అభివృద్ధిలో భాగస్వామిని అవుతానని వెల్లడించారు. కౌన్సిలర్లు అందరినీ కలుపుకుపోయి అన్ని వార్డులను అభివృద్ధి చేసి పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.

కలిసి పని చేస్తాం : అందె మోహన్

మున్సిపాలిటీ ఎన్నికలలో పోరాడి గెలిచిన వారమంతా పార్టీలకు అతీతంగా కలిసి పనిచేస్తామని వైస్ చైర్మన్ అందెమోహన్ అన్నారు. నన్ను గెలిపించిన వార్డు ప్రజల రుణం మిగతా 2లో

ఇబ్రహీంపట్నంలో ఉద్రిక్తత

ప్రమాణానికి బిఆర్ఎస్ కౌన్సిలర్ యాదగిరి గైర్హాజరు కిడ్నాప్ చేశారంటూ భార్య వసంత ఆరోపణ

మున్సిపల్ కార్యాలయంపై రాళ్లు రువ్విన ఆందోళనకారులు- కిటికీ అద్దాలు ధ్వంసం - ఎన్నికల అధికారి అనంతరెడ్డికి స్వల్ప గాయాలు - బిజెపితో దోస్తీ కోసం ఫలించని బిఆర్ఎస్ ప్రయత్నాలు - బిజెపి నుంచి ఒకరే బిఆర్ఎస్‌కు మద్దతు - ఒకరు కాంగ్రెస్‌కు స్నేహహస్తం - బిఆర్ఎస్‌కు 15 మంది.. కాంగ్రెస్‌కు 10 మంది - ఒకరి గైర్హాజరుతో చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నిక వాయిదా - 23 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త : ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నిక ప్రక్రియ తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల మధ్య మంగళవారానికి వాయిదా పడింది. కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం పూర్తి అయినప్పటికీ, సభలో గందరగోళం నెలకొనడం, బయట రాళ్ల దాడి ఘటన చోటుచేసుకోవడంతో ప్రిసైడింగ్ అధికారి, ఆర్డీవో అనంతరెడ్డి ఎన్నికను మిగతా 2లో

నిరసనకు దిగిన కౌన్సిలర్లు

రాళ్ల దాడిలో ధ్వంసమైన కార్యాలయం అద్దాలు

చైర్‌పర్సన్‌గా నియామకపత్రం అందుకుంటున్న నీరజ

తాండూరు, జనవరి 16, ప్రభాతవార్త : ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు తాండూరు పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజా, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్‌లు తెలిపారు. సోమవారం ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. చైర్‌పర్సన్, వైస్‌చైర్‌పర్సన్‌గా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సహకారంతో పార్టీలకు అతీతంగా అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. తాండూరు పట్టణంలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. అందరి సహకారంతో తాండూరును ఆదర్శంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.

ఎన్నిక ఇలా..

తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్‌గా పట్లోళ్ల నీరజా ఎన్నికయ్యారు. అధికార కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మెజార్టీ రావడంతో

తాండూరును ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

చైర్‌పర్సన్ నీరజ, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్

చైర్‌పర్సన్‌గా నీరజను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైస్ చైర్మన్‌గా అబ్దుల్ రజాక్‌ను ఎన్నుకున్నారు. సోమవారం ఉదయం 10-30గంటలకు ఎన్నికల అధికారి, డిఆర్ఓ మంగీలాల్, తాండూరు మున్సిపల్ కమిషనర్ మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో పరోక్ష ఎన్నిక పక్రియ ప్రారంభించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఎక్స్ అఫీసియో హోదాలో హాజరయ్యారు. పట్టణంలోని 36 వార్డులకు గాను 19 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు, 12 మంది బిఆర్ఎస్ కౌన్సిలర్లు, ముగ్గురు బిజెపి కౌన్సిలర్లతో పాటు ఎంఐఎం అభ్యర్థి 1, ఇండిపెండెంట్ అభ్యర్థి 1 ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు.

బిఆర్ఎస్ కౌన్సిలర్లు వాకౌట్

అయితే, బిజెపి కౌన్సిలర్లు ముగ్గురు సమావేశానికి హాజరై ఈ నెల 18న ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేస్తామంటూ చెప్పి వెళ్లిపోయారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం, ఇండిపెండెంట్ కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేశారు. బిఆర్ఎస్ మిగతా 2లో

నెరవేరిన 50 ఏళ్ల కల

నందారం కుటుంబానికి మున్సిపల్ పగ్గాలు

ప్రజలకు అభివాదం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్

కొడంగల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త : ఒకటి కాదు.రెండు కాదు ఏకంగా 50 ఏళ్ళ కల నేడు నెరవేరింది. 1975లో నందారం కుటుంబానికి కొడంగల్ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవి వరించింది. ఆ తర్వాత 50 ఏళ్ల నిరీక్షణ అనంతరం నేడు మరోసారి మున్సిపల్ చైర్మన్ పదవి వరించింది. గత 50 ఏళ్లపాటు ఒకే కుటుంబం, వారి అనుచరులు పాలించారు. ప్రస్తుతం నందారం కుటుంబానికి ఛాన్స్ రాగా .. సీఎం రేవంత్‌రెడ్డి అండతో తనదైన ముద్ర వేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

కొడంగల్ శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయం ధర్మకర్తల్లో ఒకరైన మాజీ ఎమ్మెల్యే దివంగత నందారం వెంకటయ్య మూడు సార్లు ఎమ్మెల్యేగా సేవలు అందించారు. ఆయన రెండవ కుమారుడు దివంగత నందారం సూర్యనారాయణ ఒకసారి ఎమ్మెల్యేగా, టీటీడీ బోర్డు సభ్యులుగా సేవలు అందించారు. వారి వారసత్వంలో భాగంగా నందారం వెంకటయ్య మనువడిగా నందారం ప్రశాంత్ చిన్ననాటి నుంచే రాజకీయాలపై ఆసక్తి పెంచుకున్నారు. తాత వెంకటయ్య, చిన్నాన్న సూర్యనారాయణ దగ్గర ఉంటూ రాజకీయం నేర్చుకున్నారు. అనంతరం 2009లో మొట్టమొదటగా రేవంత్‌రెడ్డి కొడంగల్‌కు వచ్చినప్పటి నుంచి నేటి వరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెన్నంటే ఉంటూ ప్రధాన అనుచరుడిగా కొనసాగుతున్నారు. సీఎంకు అత్యంత సన్నిహితుల్లో ఒకరైన నందారం ప్రశాంత్ ప్రస్తుతం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులుగా సేవలు అందిస్తున్నారు. ప్రశాంత్ 2012 నుంచి 2015 వరకు ఎంపీటీసీగా కొనసాగారు. మరోసారి ఎంపీటీసీగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు.

కొడంగల్ మున్సిపల్ రెండవ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం

కొడంగల్ మున్సిపల్‌గా ఏర్పడినప్పుడు మొట్టమొదట మిగతా 2లో

అలియాబాద్‌లో కాంగ్రెస్‌కు అందలం

చైర్మన్‌గా శిరీషాకృష్ణారెడ్డి- వైస్ చైర్మన్‌గా మాలతి

శామీర్‌పేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త : అలియాబాద్ మున్సిపల్ చైర్మన్‌గా కంటం శిరీషకృష్ణారెడ్డి(కాంగ్రెస్)-(అలియాబాద్) గెలుపొందారు. అదే విధంగా వైస్‌చైర్మన్‌గా కన్‌రెడ్డి మాలతి(బిజెపి)-(లాల్‌గడిమలక్‌పేట్) ఎన్నికయ్యారు. ఈ మున్సిపల్ చైర్మన్ (జనరల్-మహిళ) పదవి కేటాయించగ ఎన్నికలో బిజెపి కీలకంగా మారింది. కాంగ్రెస్‌కు బిజెపి సభ్యులు మద్దతు ఇవ్వటంతో బిజెపికి వైస్‌చైర్మన్ పదవి దక్కింది. సోమవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ మున్సిపాల్టీ చైర్మన్, వైస్‌చైర్మన్‌ల ఎన్నికలు తుర్కపల్లిలోని వార్డు కార్యాలయంలో జిల్లా భూగర్భజల అధికారి, ఈ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ హరీశ్‌బాబు, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్‌లు చైర్మన్,వైస్‌చైర్మన్ పదవులకు ఎన్నికల సందర్భంగా ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అయితే ముందుగా వచ్చిన కాంగ్రెస్, బిజెపి, బిఎస్‌పి, ఇండిపెండెంట్ కౌన్సిలర్లతో అధికారులు ప్రమాణస్వీకారం చేయించారు. ఆ తరువాత వచ్చిన బిఆర్ఎస్ కౌన్సిలర్లతో అధికారులు ప్రమాణస్వీకారం చేయించారు. అలియాబాద్ మున్సిపల్ పరిధిలో 20మంది వార్డు సభ్యులు ఉన్నారు. అయితే చైర్మన్ ఎన్నిక నిర్వహిస్తున్నట్లు తెలుపటంతో కాంగ్రెస్ చైర్మన్ అభ్యర్థిగా కంటం శిరీషకృష్ణారెడ్డి పేరును ప్రతిపాదిస్తున్నట్లు కౌన్సిలర్ సరసం వనజ తెలుపగా, కౌన్సిలర్ ముద్దం సుదాకర్‌రెడ్డి బలపరుస్తున్నట్లు తెలుపటం జరిగింది. అయితే మిగతా వారిలో చైర్మన్ పదవికి పేర్లు తెలుపాలని సూచించగ బిఆర్ఎస్ నుంచి చైర్మన్ అభ్యర్థిగా చీదు వనజశ్రీనివాస్‌రెడ్డిని కౌన్సిలర్ గుర్క కుమార్ ఆమెను ప్రతిపాదిస్తున్నట్లు మిగతా 2లో

చైర్మన్, వైస్‌చైర్మన్‌లను అభినందిస్తున్న స్పెషల్ ఆఫీసర్ హరీశ్‌బాబు, కమిషనర్ చంద్రశేఖర్

సోలోగా గులాబీ పగ్గాలు

మూడుచింతలపల్లి చైర్మన్‌గా జామ్ రవి

వైస్ చైర్మన్‌గా శశిరేఖ

శామీర్‌పేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త : మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్‌గా జామ్ రవి (బిఆర్ఎస్)-(ఎంసిపల్లి) ఎన్నికయ్యారు. అదే విధంగా మున్సిపల్ వైస్‌చైర్మన్‌గా మొర్సుబాయి శశిరేఖ(బిఆర్ఎస్)-(కొల్తూర్) ఎన్నికయ్యారు. సోమవారం మూడుచింతలపల్లి మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్, వైస్‌చైర్మన్ పదవులకు ఎన్నికలు జిల్లా డిసిఓ, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ రామలింగాచారి, కమిషనర్ పవన్‌కుమార్‌లు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికలను నిర్వహించారు. మూడు చింతలపల్లి మున్సిపాల్టీలో 24వార్డులు ఉండగ చైర్మన్ (ఎస్సీ-జనరల్)కు కేటాయించారు. ఇక బిఆర్ఎస్-14మంది, బిజెపి-ఒకరు, కాంగ్రెస్-9మంది (వార్డుల) కౌన్సిలర్లు ఉండగా ముందుగా గెలుపొందిన మిగతా 2లో

చైర్మన్‌గా ఎన్నికైన నేనావత్ పత్యనాయక్, వైస్ చైర్మన్ తల్లోజు గీత ఆచారి

ఆమనగల్లులో లోక్‌నాయక్

ఆఖరి క్షణంలో హైడ్రామా

బిఆర్ఎస్ నుంచి గెలిచిన పత్యనాయక్ పార్టీ ఫిరాయింపు

తెల్లవారుజామున రాజధానిలో కాంగ్రెస్ తీర్థం

మున్సిపల్ పీఠం కట్టబెట్టిన కాంగ్రెస్

బిజెపి మద్దతుతో పగ్గాలు చేపట్టిన నాయక్

వైస్ చైర్మన్‌గా గీత ఆచారి

ఆమనగల్లు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: ఆమనగల్లు మున్సిపాలిటీ చైర్మన్ పదవి ఎన్నికలో సోమవారం ఊహించని నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. బిఆర్ఎస్ నుంచి గెలిచిన అభ్యర్థి చివరి క్షణంలో కాంగ్రెస్ కండువా కప్పుకుని చైర్మన్ పదవి దక్కించుకున్నారు. వివరాలలోకి వెళితే.. ఆరో వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన నేనావత్ పత్యనాయక్ విజయం సాధించారు. బిఆర్ఎస్ ఎనిమిది స్థానాలను గెలుచుకోవటంతో స్పష్టమైన మ్యాజిక్ ఫిగర్‌కి చేరుకుంది. మున్సిపాల్టీ పగ్గాలు ఆపార్టీకే అందుతాయని ఫలితాల అనంతరం రాజకీయ పరిశీలకులు భావించారు. ఆపార్టీ తరపున పాపిశెట్టి రాము చైర్మన్ అవుతారని ఊహించారు. ఈ క్రమంలో బిజెపి, కాంగ్రెస్ జత కట్టడంతో రాజకీయ సమీకరణాలు ఒక్కసారిగా మారిపోయాయి. కాంగ్రె పార్టీకి చైర్మన్, బిజెపికి వైస్ చైర్మన్ పదవులు ఇచ్చుకోవాలని పరస్పరం అంగీకారానికి వచ్చాయి. ఒప్పందం ప్రకారం కాంగ్రెస్ నుంచి గెలిచింది కోగూరు అనితశ్రీనివాస్‌రెడ్డి ఒక్కరే కాబట్టి ఆయననే చైర్మన్ పదవి వరిస్తుందని అందరూ మిగతా 2లో

చైర్‌పర్సన్‌లుగా ముగ్గురు నారీమణులే

(మొదటిపేజీ తరువాయి)

ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి క్యాంప్ ఆఫీసుకు తీసుకువచ్చారు. ఉదయం 11 గంటలకు కౌన్సిల్ హాలులో ప్రమాణ స్వీకారం అనంతరం ఓటింగ్ నిర్వహించారు. చైర్‌పర్సన్‌గా నీరజాబాల్‌రెడ్డి, వైస్‌చైర్మన్‌గా అబ్దుల్ రజాక్‌లను ఎన్నుకున్నారు. వీరిరువురూ 2014, 2020, 2026 ఎన్నికల్లో వరసగా మూడుసార్లు కౌన్సిలర్లుగా విజయం సాధించిన విషయం తెలిసిందే. ఎంఐఎం, ఇండిపెండెంట్ తరపున గెలుపొందిన ఇద్దరు సభ్యులు కూడా కాంగ్రెస్‌ను బలపరిచారు. వికారాబాద్‌లో స్పీకర్ ప్రసాద్‌కుమార్ తనయ అనన్య చైర్‌పర్సన్‌గా ఎన్నికైనారు. 19 మంది సభ్యుల బలంతో ఆమెను బలపరిచారు. సీనియర్ కౌన్సిలర్ అర్ధ సుధాకర్‌రెడ్డి వైస్‌చైర్మన్‌గా ఎన్నికైనారు. కొడంగల్ చైర్మన్‌గా నందారం ప్రశాంత్‌గుప్తా, వైస్‌చైర్మన్‌గా శంకర్‌నాయక్‌ను ఎన్నుకున్నారు. పరిగిలో నాటకీయ పరిణామాల తర్వాత చైర్‌పర్సన్‌గా కుడుముల రజిత, వైస్‌చైర్మన్‌గా హనుమంతు ఎన్నికైనారు.

చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్‌గా సమతా వెంకట్‌రెడ్డి

చేవెళ్ల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త : చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ గా పట్టణానికి దేవర సమతా వెంకట్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చేవెళ్ల మున్సిపాలిటీ కార్యాలయంలో గెలుపొందిన వార్డు సభ్యుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఉదయం 10:00 గంటలకు కాంగ్రెస్ కౌన్సిలర్ సభ్యులంతా సమావేశం హాలుకు చేరుకోవడం జరిగింది. మొదట సభ్యులంతా కౌన్సిలర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు. మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నిక ప్రారంభమయ్యింది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో నిలిచిన దేవర సమత వెంకట్ రెడ్డి చైర్ పర్సన్ పీఠాన్ని కైవసం చేసుకున్నారు. చైర్ పర్సన్, వైస్ చైర్మన్ల ఎంపిక సాఫీ గా సాగ్నింది. ఎలాంటి ఇబ్బందులు లేకుండా 11 మంది కాంగ్రెస్ అభ్యర్థులు సమతా వెంకట్ రెడ్డి కి మద్దతు పలికారు.11 మంది కి కాంగ్రెస్ పార్టీ వీఫ్ జారీ చేయడం తో అందరూ పార్టీ నిబంధనలకు లోబడి చైర్మన్ పదవి ఎన్నికకు ఒక్కటే నామినేషన్ వచ్చింది. టీ పీసీసీ కార్యదర్శి జనార్దన్ రెడ్డి చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కు సంబందించి సభ్యులకు వీఫ్ జారీ చేశారు. దీనితో... 15 వ వార్డు సభ్యురాలు బండారు శైలజ ఆగిరెడ్డి ప్రతిపదించగా.. 14 వార్డు సభ్యుడు మద్దెల శ్రీనివాస్ బలపర్చారు. చైర్ పర్సన్ సమత వెంకట్ రెడ్డి ఎన్నిక ఏకగ్రీవం ఎన్నికైనట్లు స్పెషల్ ఆఫీసర్ పాండు రంగారావు ప్రకటించారు. అలాగే చేవెళ్ల మున్సిపాలిటీ 13 వ వార్డు (కేసారం) నుంచి గెలుపొందిన రాములు గౌడ్ వైస్ చైర్మన్ గా ఎన్నిక కు సంబందించి పామెన 8 వ వార్డు సభ్యుడు దావల్ గారి గోపాల్ రెడ్డి ప్రతిపాదించగా.. 11 వ వార్డు సభ్యుడు మధుసూదన్ రెడ్డి బలపర్చారు. ఒక్కటే నామినేషన్ రావడం తో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.16 వార్డు నుంచి గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి దేవర సమత వెంకట్ రెడ్డి 707 ఘన విజయం సాధించారు. ఫిబ్రవరి 13న వెలువడిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన మెజారిటీని సాధించడంతో చైర్మన్ ఎన్నిక ప్రక్రియ సజావుగా సాగింది. ఎమ్మెల్యే కాలె యాదయ్య నేతృత్వ చేవెళ్ల మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా సమతా, వైస్ చైర్మన్ గా రాము గౌడ్ ను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో పట్టు సాధించింది. మొత్తం 18 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ తరపున 11 మంది కౌన్సిలర్లు, 4 బీ ఆర్ ఎస్, 3 బీజేపి నుంచి గెలుపొందారు. తెలుగు అక్షరమాల ప్రకారం గెలుపొందిన వార్డు సభ్యులను 11 గంటలకు ప్రమాణస్వీకారం జడ్పీ డిప్యూటీ సీ ఈ వో పాండు రంగారావు చేయించారు. ప్రమాణ స్వీకారం చేసిన వారికి అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ వెంకటేశం పూల బొక్కే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 1 గంటలకు నూతనంగా ఎన్నికైన చైర్మన్ సమతా, వైస్ చైర్మన్ రాము గౌడ్ ను ప్రత్యేక అధికారి రంగారావు ప్రమాణస్వీకారం చేయించారు. స్వీకరణంతరం చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంటు ఇంచార్జ్ బొంతు రామ్మోహన్ లు నూతనంగా ఎన్నికైన వారికీ శుభాకాంక్షలు తెలిపారు. బొక్కే లు, శాలువలతో కిక్కిరిస్తుంది. దీంతో అక్కడి నుంచి చేవెళ్ల శ్రీ లక్షీ మ్మ వెంకటేశ్వర స్వామి దేవాలయం కొరకు ర్యాలీగా బయలుదేరారు.

శంకర్‌పల్లి మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా...

శంకర్ పల్లి మున్సిపల్ నూతన కార్యవర్గం

ప్రమాణస్వీకారం చేస్తున్న చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్

శంకర్‌పల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త : శంకర్ పల్లి మున్సిపల్ చైర్పర్సన్ గా మున్సిపాలిటీకి చెందిన 15వ వార్డ్ కౌన్సిలర్ సాత ప్రవీణ్ కుమార్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ దక్కించుకున్నది. శంకర్ పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ గా పట్టణానికి చెందిన సాత ప్రవీణ్ కుమార్ ఎన్నికయ్యారు. సోమవారం మున్సిపాలిటీ కార్యాలయంలో గెలుపొందిన వార్డు సభ్యులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎంపిక సాఫీగా సాగింది. 9 మంది కాంగ్రెస్ అభ్యర్థులు చైర్పర్సన్ గా సాత ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ గా శ్వేతా పాండురంగారెడ్డి కు మద్దతు తెలిపారు. 9 మందికి కాంగ్రెస్ పార్టీ విప్ జారీ చేయడంతో అందరూ పార్టీ నిబంధనలకు లోబడి చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు సంబంధించి ఒకటే నామినేషన్ వచ్చింది. దీంతో 9 వార్డు సభ్యులు మద్దతు తెలుపగా ఏకగ్రీవ ఎన్నిక అయినట్టు స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి ప్రకటించారు.

ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని కలిసిన నూతన కౌన్సిలర్లు

షాద్‌నగర్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త : షాద్ నగర్ మున్సిపల్ కౌన్సిలర్ లుగా ఎన్నికైన నందారం అశోక్,వాని పాండురంగ రెడ్డి,అరిఫా బేగం (అడ్డుఅజాజ్) మరియు బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తాండ్ర వెంకట్ రెడ్డి, పోమాల్ పల్లి సర్పంచ్ భూపాల్ రెడ్డి, భాను శర్మ,దినేష్ సాగర్, రామ్ నగర్ లడ్డు తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

తీర్చుకునేందుకు వార్డును ఆదర్శంగా తీర్చిద్దిద్ద డంతో పాటు, వైస్ చైర్మన్‌గా పట్టణ అభివృద్ధికి కూడా పూర్తి స్థాయిలో తన వంతు సహకారం అందిస్తానని స్పష్టం చేశారు.

కౌన్సిలర్ల పట్ల పార్టీల భేదం ఉండదు..

గత రెండేళ్లుగా మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఒంటరిగా పనిచేస్తున్నాను.. ఇప్పుడు నాకు అటు బస్వం.. ఇటు అందె మోహన్ రెండు కళ్ళలా వెన్నంటే ఉంటారు.. కలిసి పని చేద్దాం.. కౌన్సిలర్ల పట్ల పార్టీల భేదాలు ఉండవు.. అందరం కలిసి షాద్ నగర్ ను అభివృద్ధి చేసుకుందాం.. అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం జరిగిన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల యుద్ధం ముగిసిందని, ఇక అందరూ కలిసికట్టుగా పనిచేయాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. కౌన్సిలర్లంతా ఒక కుటుంబంగా ముందుకు సాగి షాద్ నగర్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. నిరంతరం అందరికీ అందు బాటులో ఉండి, వార్డుల వారిగా అవసరమైన నిధులు తెచ్చి అభివృద్ధి పనులు చేపడతానని ఆయన కౌన్సిలర్లకు హామీ ఇచ్చారు. అనంతరం అన్ని పార్టీల కౌన్సిలర్లతో కలిపి ఆయన ఫోటోలు దిగారు. ఇతర పార్టీల కౌన్సిలర్లను కూడా సన్మానించి అభినందనలు తెలిపారు.

ఎన్నిక లాంచనమే..

మున్సిపాలిటీ చైర్మన్‌గా అగునూరు బస్వం, వైస్ చైర్మన్‌గా అందెమోహన్‌ల ఎంపిక ఎలాంటి గొడవలు గందరగోళం లేకుండా లాంచనంగా జరిగిపోయింది. ఉదయం 10:30 కల్లా బీఆర్ఎస్ కౌన్సిలర్లు, బిజెపి కౌన్సిలర్, స్వతంత్ర కౌన్సిలర్ మున్సిపాలిటీ సమావేశ మందిరానికి చేరుకున్నారు. అప్పటికే ఆర్డిఓ సరిత, మున్సిపాలిటీ కమిషనర్ సునీత రెడ్డి, తహసిల్దార్ పార్థసారథి అక్కడ ఉన్నారు. ఇక ఎమ్మెల్యే తన కౌన్సిలర్లతో ఓ గంట తర్వాత అక్కడికి చేరుకున్నారు. ముందుగా కౌన్సిలర్లతో ఆర్డిఓ సరిత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎన్నిక నిర్వహించారు. కాంగ్రెస్ తరపున చైర్మన్ గా అగ్గునూరు బస్వంను అదే పార్టీ కౌన్సిలర్ పెంటయ్య ప్రతిపాదించగా, మరో కౌన్సిలర్ శ్రావణి బలపరిచారు. ఇక బీఆర్ఎస్ నుంచి కూడ చేగూరు విజయలక్షి మ్మని ఆ పార్టీ కౌన్సిలర్ బుర్ర శివ ప్రతిపాదించగా, నందారం అశోక్ బలపరిచారు. ఎమ్మెల్యే కున్న ప్రత్యేక హోదా సహా 16 మంది కౌన్సిలర్లు అగ్గునూరు బస్వం కు ఓటు వేశారు. చేగూరు విజయలక్షి మ్మ కి స్వతంత్ర కౌన్సిలర్ సుధీర్ తో కలిపి 12 ఓట్లు వచ్చాయి. బిజెపి కౌన్సిలర్ ప్యాట అశోక్ కుమార్ ఎవరికి మద్దతు తెలుపకపోవడం గమనార్హం. ఈ క్రమంలో అగ్గునూరు బస్వం ను మున్సిపాలిటీ చైర్మన్ గా కమిషనర్ సునీత రెడ్డి ప్రకటించారు. ఇక వైస్ చైర్మన్ విషయంలో బీఆర్ఎస్ తమ అభ్యర్థిని ప్రకటించకపోవడంతో అందె మోహన్ ఎంపిక ఏకగ్రీవమైంది. అనంతరం చైర్మన్ ను, వైస్ చైర్మన్ ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో పాటు ఆర్డీవో సరిత, కమిషనర్ సునీత రెడ్డి సత్కరించారు.

అలియాబాద్‌లో కాంగ్రెస్‌కు అందలం

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. కౌన్సిలర్ యూసుఫ్‌బాబు ఆమెను బలపరుస్తున్నట్లు తెలిపారు. ఇక చైర్మన్ పదవికి ఎన్నిక నిర్వహిస్తున్నట్లు చేతులు ఎత్తాలని అధికారి సూచించారు. దీంతో చైర్మన్ పదవికి పోటీలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి కంటం శిరీషకృష్ణారెడ్డికి కాంగ్రెస్-8 సభ్యులతో పాటు బిజెపి-3, బిఎస్‌పి-1, ఇండిపెండెంట్-1సభ్యులు చేతులు ఎత్తి మద్దతు తెలుపటంతో 13ఓట్లు కాంగ్రెస్ చైర్మన్ అభ్యర్థి కంటం శిరీషకృష్ణారెడ్డి లభించాయి. ఇక బిఆర్ఎస్-7మంది సభ్యులు ఉండగ చైర్మన్ అభ్యర్థిగా చీదు వనజశ్రీనివాస్‌రెడ్డి పోటీ చేయగా ఆమెకు బిఆర్ఎస్ కౌన్సిలర్లు 7మంది చేతులు ఎత్తగా 7ఓట్లు మాత్రమే రావటం జరిగింది. దీంతో కాంగ్రెస్ చైర్మన్ అభ్యర్థి కంటం శిరీషకృష్ణారెడ్డికి 13ఓట్లు వచ్చినందున చైర్మన్‌గా ఆమె గెలుపొందినట్లు ఎన్నికల అధికారి పేర్కొన్నారు. చైర్మన్‌గా ఎన్నికైన కంటం శిరీషకృష్ణారెడ్డితో చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయించారు.

ఆ తరువాత వైస్‌చైర్మన్ పదవికి ఎన్నిక నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలుపగా బిజెపి నుంచి కౌన్సిలర్ కన్‌రెడ్డి మాలతి వైస్‌చైర్మన్‌గా ప్రతిపా దిస్తున్నట్లు బిజెపి కౌన్సిలర్ కె.గణేశ్ తెలుపగా, కాంగ్రెస్ కౌన్సిలర్ స్వప్న బలపరుస్తున్నట్లు తెలిపారు. ఇంకా ఎవరైనా పోటీలో ఉన్నారా అని అధికారులు అడుగగా కాంగ్రెస్, బిజెపి, బిఎస్‌పి, ఇండిపెండెంట్‌లు మద్దతు ఇస్తున్నట్లు తెలుపగా ఇక బిఆర్ఎస్ నుంచి ఎవరు పోటీ చేయటం లేదని, బిజెపి కన్‌రెడ్డి మాలతికి మద్దతు ఇస్తు న్నట్లు బిఆర్ఎస్ కౌన్సిలర్లు సైతం తెలుపారు. దీంతో వైస్‌చైర్మన్‌గా కన్‌రెడ్డి మాలతి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు స్పెషల్ ఆఫీసర్ హరిశ్‌బాబు, కమిషనర్ చంద్రశేఖర్‌లు తెలిపారు. ఆ తరువాత వైస్‌చైర్మన్‌గా ఎన్నికైన కన్‌రెడ్డి మాలతితో అధికారులు ప్రమాణస్వీకారం చేయించారు. ఆ తరువాత చైర్మన్‌గా ఎన్నికైన కంటం శిరీషకృష్ణారెడ్డిని, వైస్ చైర్మన్‌గా ఎన్నికైన కన్‌రెడ్డి మాలతిలను స్పెషల్ ఆఫీసర్ హరిశీబాబు, కమిషనర్ చంద్రశేఖర్‌లు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా ప్రమాణస్వీకారం చేసిన వార్డు సభ్యులు (కౌన్సిలర్లు) అందరికి వారు శుభాకాంక్షలు తెలియజేశారు. అలియాబాద్ మున్సిపల్ చైర్మన్,వైస్‌చైర్మన్ పదవులకు ఎన్నికలు

కొడంగల్‌లో కోలాహలం

అట్టహాసంగా ప్రమాణం.. ఆపై కాంగ్రెస్ విజయోత్సవం-చైర్మన్‌గా నందారం ప్రశాంత్, వైస్ చైర్మన్‌గా శంకర్‌నాయక్

కొడంగల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: కొడంగల్ మున్సిపల్ పాలకవర్గం అట్టహాసంగా ప్రమాణస్వీకారం చేపట్టారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వరి నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్‌చే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈనెల 11న జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ 10, బిఆర్ఎస్ 1, ఎంఐఎం పార్టీ ఒకటి చొప్పున విజయం సాధించాయి. మెజార్టీ స్థానాలు దక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్‌లు 13న హైద్రాబాద్ క్యాంపెయిన్‌కు తరలివెళ్ళగా సోమవారం ప్రత్యేక వాహనంలో నేరుగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం ఉదయం 10గంటల సమయంలో అదనపు కలెక్టర్ ముందుగా 12 వార్డులకు సంభందించి ప్రతి కౌన్సిలర్‌తోనూ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం 12 గంటలకు నూతన చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరిగింది. చైర్మన్‌గా నందారం ప్రశాంత్, వైస్ చైర్మన్‌గా శంకర్‌నాయక్‌లకు కౌన్సిలర్‌లు మద్దతు తెలుపడంతో అదనపు కలెక్టర్ రాజేశ్వరీ నందారం వారిద్దరితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన చైర్మన్, వైస్ చైర్మన్‌లతో పాటు కౌన్సిలర్‌లు పట్టణంలో శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయానికివెళ్ళి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రధాన రహదారి మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

మున్సిపల్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న నందారం ప్రశాంత్

వైస్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న శంకర్‌నాయక్

రాజకీయ పరిణామాల మధ్య ప్రమాణ స్వీకారం

పురపాలిక ఎన్నికల నామినేషన్ నుంచి ప్రమాణ స్వీకారం వరకు అన్ని ఉత్కంఠతతో కొనసాగాయి. అధికార పార్టీలోని వారే ఇద్దరు చైర్మన్ పదవి ఆశించడంతో అధిష్టానం కల్పించుకొని ఒకరికి చైర్మన్ పదవి, మరొకరికి వైస్ చైర్మన్ పదవికి ఒప్పించారు. ఇందులో చైర్మేన్‌గా నందారం ప్రశాంత్,వైస్ చైర్మేన్‌గా జగదీశ్వర్‌రెడ్డిలను ఎన్నికలకు ముందు ఎంపిక చేశారు. ఆ తరువాత ఎన్నికల్లో జరిగిన కొన్ని సంఘటనల వల్ల పరిస్థితులు మారిపోయినట్లు తెలుస్తుంది. అయినా సోమవారం ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి వచ్చేంత వరకు జగదీశ్వర్‌రెడ్డి వైస్ చైర్మన్ అవుతారని అందరు భావించారు. కానీ గత రెండు రోజులుగా హైద్రాబాద్‌లో జరిగిన క్యాంపెయిన్‌కు 9 మంది కౌన్సిలర్‌లు వెళ్ళగా జగదీశ్వర్‌రెడ్డి మాత్రం వెళ్ళలేదు. హైద్రాబాద్‌లో చోటుచేసుకున్న పరిణామాల్లో మొదటగా 592 ఓట్ల మెజార్టీ సాధించిన కృష్ణంరాజు వైస్ చైర్మేన్ కావాలని పట్టుబట్టినట్లు సమాచారం. తదనంతరం మహిళకు వైస్‌చైర్మేన్ పదవి ఇవ్వాలని 11వ వార్డుకు చెందిన బత్తుల అనిత పేరు తెరపైకి వచ్చింది. చివరగా సీఎం రేవంత్‌రెడ్డి గిరిజన వ్యక్తికి వైస్‌చైర్మేన్ పదవి కేటాయించాలని సూచించడంతో 8వ వార్డు నుంచి విజయం సాధించిన శంకర్‌నాయక్‌ను వైస్‌చైర్మేన్‌గా సోమవారం ప్రకటించారు.మొదటి సారి మున్సిపల్ ఏర్పడినప్పుడు కూడా శంకర్‌నాయక్ కౌన్సిలర్‌గా కొనసాగారు.ప్రస్తుతం 4వ వార్డు కౌన్సిలర్ నందారం ప్రశాంత్ చైర్మేన్‌గా, గతంలో కౌన్సిలర్‌గా అనుభవం ఉన్న శంకర్‌నాయక్‌కు వైస్‌చైర్మేన్ పదవి వరించడంతో వారు ప్రమాణ స్వీకారం చేవారు.

వెన్నుపోటు రాజకీయాలు మానుకోవాలి

మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్

మున్సిపల్ ఎన్నికల్లో తనతో పాటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించేందుకు కొందరూ కుట్రలకు పాల్పడ్డారని, ఇకనైన వెన్నుపోటు రాజకీయాలు మానుకోవాలని నూతన మున్సిపల్ చైర్మేన్ నందారం ప్రశాంత్ హితువు చెప్పారు.కొడంగల్ మున్సిపల్ చైర్మేన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్ళి అక్కడ స్వావి ఎవారికి మొక్కలు తీర్చు కున్నారు. అనంతరం ర్యాలీగా మున్సిపల్ కార్యా లయం నుంచి డీజేలు, డప్పులు, నృత్యాల మద్య అంబేద్కర్ చౌరస్తా వరకు చేరుకున్నారు. అనంత రం అయన మాట్లా డుతూ 50 ఏళ్ళు పరిపాలించిన నాయకులు ఏనాడు కొడంగల్ అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. తన తండ్రి నందారం శ్రీనివాస్ మృతిచెందడం,నామినేషన్ వేయడం ఒకేసారి రావడంతో కొంత కుంగిపోయాను. ఈ పరిస్థితులు తెలిసి కూడా తనపై కొందరు కుట్రలు చేశారు. అయినా వారు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు, దమ్ముంటే ఎదురుగా పోరాడాలి కానీ వెన్నుపోటు రాజకీయాలు మానుకోవాలని అన్నారు. ఒకపై రాజకీయాలు పక్కన పెట్టి పూర్తిగా మున్సిపల్ అభివృద్ధిపైనే దృష్టి పెడతామని తెలిపారు. రానున్న రోజుల్లో కొడంగల్ మున్సిపల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తు రాష్ట్రంలోనే అభివృద్ధిలో కొడంగల్‌ను అగ్రభాగాన నిలిచేలా కృషి చేస్తామన్నారు.తన గెలుపుకు సహకరించిన కార్యకర్తలు,అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిధి ఎండీ. యుసుఫ్, వైస్ చైర్మేన్ శంకర్‌నాయక్,కౌన్సిలర్‌లు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మేన్‌ను గజమాలతో సన్మానిస్తున్న నాయకులు

ఆమనగల్లులో లోక్ 'నాయక్'

(మొదటి పేజీ తరువాయి)

అనుకున్నారు. అయితే సోమవారం అర్ధరాత్రి రాజకీయంగా ఊహించని పరిణామాలు చోటుచేసుకోవడం సర్వత్రా చర్చనీయాంసమైంది. 6వవార్డు నుండి బిఆర్ఎస్ అభ్యర్థిగా విజయ పతాకం ఎగురవేసిన నేనావత్ పత్యనాయక్ పేరు అన్యూహ్యంగా తెరపైకి వచ్చింది. సోమవారం తెల్లవారుజామున ఎంపి మల్లు రవి సమక్షంలో ఆయన హైదరాబాద్‌లో అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. పత్యనాయక్‌ను చైర్మన్ అభ్యర్థిగా కాంగ్రెస్ అధిష్టానం ప్రతిపాదించింది. ఆ మేరకు పత్యనాయక్ అభ్యర్థిత్వాన్ని బిజెపి కౌన్సిలర్లు ప్రతిపాదించగా కాంగ్రెస్ కౌన్సిలర్లు బలపరిచారు. నేనావత్ పత్యనాయక్‌కు అనుకూలంగా 9 మంది (బిజెపి 6, కాంగ్రెస్ 2, ఎమ్మెల్యే ఎక్స్ అఫీషియో 1) మద్దతు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ చైర్మన్ అభ్యర్థి పాపిశెట్టి రాముకు 7గురు మద్దతు తెలిపారు. దీంతో పత్యనాయక్ రెండు ఓట్ల తేడాతో నెగ్గి ఆమనగల్లు మున్సిపల్ పీఠం అధిరోహించారు. అనంతరం వైస్ చైర్మన్ పదవికి మూడవ వార్డు కౌన్సిలర్ తల్లోజు గీత ఆచారి పేరును ప్రతిపాదించగా బిజెపి, కాంగ్రెస్ కౌన్సిలర్ల మద్దతుతో నెగ్గారు. విజేతలైన 1వ వార్డు జటావత్ ధోళి, 2వ వార్డు కాలె యశోధమ్మ వీరయ్య, 3వ వార్డు తల్లోజు గీతాచారి, 4వ వార్డు దుడ్డు ఆంజనేయులు, 5వ వార్డు పాపిశెట్టి రాము, 6వ వార్డు నేనావత్ పత్యనాయక్, 7వ వార్డు నిరంజన్‌నాయక్, 8వ వార్డు ఎనుముల రమేశ్, 9వ వార్డు ఎర్రవోలు మహేశ్, 10వ వార్డు కోగూరు అనితశ్రీనివాస్‌రెడ్డి, 11వ వార్డు నేనావత్ సునిత, 12వ వార్డు నాగిళ్ళజగన్, 13వ వార్డు పుల్లారెడ్డి అనూష, 14వ వార్డు మొక్తాల వెంకటయ్య, 15వ వార్డు ఎంగలి భాగ్యలక్ష్మీల చేత అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు.

15 మంది కౌన్సిలర్లతోపాటు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఎక్స్‌అఫీషియో ఓటు కలుపుకుని 16 మందితో సోమవారం ఆమనగల్లు మున్సిపల్ కార్యాలయం సమావేశపు హాలులో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరిగింది. ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి, కందుకూరు ఆర్డీఓ జగధీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో సభ్యుల ప్రమాణస్వీకారం, కౌన్సిల్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు ఎన్నికలు నిర్వహించారు. ఆమనగల్లు కౌన్సిల్ కాంగ్రెస్, బిజెపిల ఖాతాలో చేరడంతో ఆ పార్టీ శ్రేణులు హర్షాతిరేకం వ్యక్తం చేశారు.

స్వల్ప ఉద్రిక్తత

ఆమనగల్లు మున్సిపాలిటి చైర్పర్సన్, వైస్ చైర్పన్ ఎన్నిక నేపథ్యంలో సోమవారం మున్సిపాలిటీ కార్యాలయం వద్ద కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. పెద్దఎత్తున పోలీసులను మోహరించి కార్యాలయానికి దాదాపు 300 మీటర్ల పరిధిని తమ ఆధీనంలోకి తీసుకుని ఎవ్వరిని అనుమతించకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు. అడిషనల్ డిసిపప సత్యనారాయణ, ఎసిపి జానకిరెడ్డి, ముగ్గురు సిఐలు జానకిరాంరెడ్డి పర్యవేక్షణలో పలువురు పోలీసులు పెద్ద ఎత్తున బందోబస్తు నిర్వహించారు.

చైర్పర్సన్, వైస్ చైర్పర్సన్ ఎన్నిక నేపథ్యంలో మున్సిపాలిటి కార్యాలయం సమీపంలో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. బిజెపి, కాంగ్రెస్ జత కట్టి బిఆర్ఎస్ పార్టీకి అన్యాయం చేసిందని ఆరోపిస్తూ ఆపార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. బిఆర్ఎస్ కౌన్సిలర్లు మున్సిపాలిటీ కార్యాలయం వెళుతున్న సందర్భంగా ఆపార్టీ చైర్మన్ అభ్యర్థి పాపిశెట్టి రాముకు అనుకూలంగా నినాదాలు చేస్తూ ముందుకు దూసుకు వచ్చే ప్రయత్నం చేశారు. చాలాసేపు నిరసన వ్యక్తంచేస్తూ అలజడి సృష్టించారు. దాదాపు గంటవరకు వ్యతిరేక నినాదాలు చేయడంతో అందరిలో టెన్షన్ నెలకొంది. ఒకానొక సందర్భంలో ఆందోళనకారులు భారీకేడ్లను దాటి దూసుకువచ్చే ప్రయత్నం చేయడంతో పోలీసులు అడ్డుకున్నారు.

తాండూరును ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

(మొదటిపేజీ తరువాయి)

కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం అనంతరం చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికను బహిష్కరించి వెళ్లిపోయారు. అధికార కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మెజార్టీ అభ్యర్థులు ఉండటంతో చైర్‌పర్సన్‌గా ప్రట్లోళ్ల నీరజా, వైస్ చైర్మన్‌గా అబ్దుల్ రజాక్‌ను ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్‌పర్సన్‌గా పట్లోళ్ల నీరజను కౌన్సిలర్ అబ్దుల్ రజాక్ ప్రతిపాధించగా, 22వ వార్డు కౌన్సిరల్ మనపురం రామకృష్ణ బలపరిచారు. వైస్ చైర్మన్‌గా అబ్దుల్ రజాక్‌ను బంటు వేణుగోపాల్ ప్రతిపాదిచగా, కౌన్సిలర్ జుంటుపల్లి వెంకటేష్ బలపరిచారు. అనంతరం వారిని ఎన్నికల అధికారి చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయించి నియామక పత్రాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మా

ప్రజావాణికి అధికారుల పంగనామం

-కార్యాలయంలో కనిపించని అధికారులు..
-ఎదురుచూపుల్లో అర్జీదారులు
-సూపరింటెండ్‌తోనే సరిపెడుతున్న వైనం..

అధికారులు గైర్హాజరు కావడంతో ధర్నమమిస్తున్న ఖాళీ కుర్చీలు

**ధారూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ఃఃః

పోలేపల్లి రేణుక ఎల్లమ్మ హుండీ లెక్కింపు..

దుద్యాల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన పోలేపల్లి ఎల్లమ్మ జాతర బ్రహ్మోత్సవాలు సోమవారంతో ముగిశాయి. బ్రహ్మోత్సవాలకు సంబంధించి గత 20 రోజుల నుండి భక్తులు ఎల్లమ్మకు చెల్లించుకున్న వివిధ రకాల కానుకలు డబ్బు, వెండి, బంగారముల ఈవో రాజేందర్ రెడ్డి, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ప్రణీత్, చైర్మన్ ముచ్చటి వెంకటేష్ ల ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు లెక్కించారు. హుండీ లెక్కింపు ద్వారా 6,91,523/- రూపాయలు ఎల్లమ్మ దేవతకు ఆదాయంగా వచ్చినట్లు ఈవో రాజేందర్ రెడ్డి తెలిపారు. గతసంవత్సరం బ్రహ్మోత్సవాలలో వచ్చిన ఆదాయం కంటే 1,21,279/- రూపాయలు ఎక్కువగా వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ, పోలీస్ సిబ్బందితోపాటు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

హుండీ లెక్కిస్తున్న భక్తులు

భూ సర్వేకు సహకరించండి

తహసిల్దార్... అజం అలీ

కొందుర్గు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: శంషాబాద్ నుండి లగచర్ల వరకు నిర్మించే తలపెట్టిన రేడియల్ రోడ్డు నిర్మాణం కోసం భూ సర్వే ప్రారంభమైంది. గతవారం మండల పరిధిలోని ముట్టుపురు గ్రామంలో సర్వే కోసం వెళ్లిన సిబ్బందిని నష్టపరిహారం ఎంత ఇస్తారు చెప్పిన తర్వాతనే సర్వే చేయాలని రైతులు అడ్డుకున్నారు.

సోమవారం నాడు స్థానిక తాసిల్దార్ ఆజం అలీ, పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ రవీంద్ర నాయకులు తమ సిబ్బందితో ఆ గ్రామానికి వెళ్లి రైతులతో సమావేశమయ్యారు. రైతులు తాము వ్యవసాయం చేసుకొని కుటుంబాలను పోషిస్తున్నామని అలాంటి వ్యవసాయ భూముల్లో రహదారులు నిర్మిస్తే మేము ఇక్కడికి వెళ్లాలని ఆందోళన వ్యక్తం చేశారు. ఎకరా చొప్పున నష్టపరిహారం ఇప్పిస్తారు, చెప్పాలని డిమాండ్ చేశారు. అందుకు స్పందించిన తహసిల్దార్ ఆజం అలీ మాట్లాడుతూ ప్రస్తుతం సర్వే మాత్రమే చేస్తున్నామని తర్వాత సర్వేరిపోర్టు ఉన్నత అధికారులకు పంపిస్తామని అన్నారు. అనంతరం గ్రామసభ నిర్వహిస్తామని గ్రామ సభలో జిల్లా కలెక్టర్ పాల్గొని నష్టపరిహారం ప్రకటిస్తారని తెలిపారు. ముందు సర్వేకు సహకరించాలని ఆయన కోరారు. దాంతో రైతులు ఒప్పుకోవడంతో అధికారులు సర్వేపనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, లైసెన్సు సర్వేర్లు, రెవెన్యూ సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ బాలికల వసతి గృహంలో..

ఉద్యోగావకాశం

అనుభవం కలిగిన మహిళలకు అవకాశం

కొత్తూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త; శంషాబాద్ మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలో ఉన్న బాలికల వసతి గృహంలో ఎఎన్ఎం (ఆక్సిలరీ నర్స్ మిడ్‌వైఫ్) పోస్టును భర్తీ చేయడానికి అర్హులైన మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వా నిస్తున్నట్లు వసతి గృహ (సిటిడబ్ల్యు) వార్డెన్ శాంతి బుధవారం తెలిపారు. వసతి గృహంలో నివసిస్తున్న బాలికల ఆరోగ్య పరిరక్షణ, ప్రాథమిక వైద్య సేవలు అందించేందుకు అనుభవం కలిగిన మహిళలను నియమించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు అవసరమైన అర్హతలు, అనుభవ పత్రాలతో కలిసి ఈ నెల 17వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు వసతి గృహ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. బాలికల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, సేవాభావం కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వార్డెన్ శాంతి కోరారు. అర్హతలు కలిగిన మహిళలు వెంటనే దరఖాస్తు చేసి ప్రభుత్వ వసతి గృహంలో సేవ చేసే అరుదైన అవకాశాన్ని పొందాలని ఆమె పిలుపునిచ్చారు.

నేటి నుంచి నూతన ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లకు శిక్షణ

ఎంపిడిఒ సోమలింగం

చౌడాపూర్ ఫిబ్రవరి16,ప్రభాతవార్త : చౌడాపూర్ మండల కేంద్రంలో డిపిఒ ఆదేశాల మేరకు ఐదు రోజులు పాటు ఉదయం 8 గంటల నుండి సాయంత్రకాలం 5గంటలవరకు 24 గ్రామపంచాయతీల నూతనంగా ఎన్నికైన వార్డ్ మెంబర్లు ఉప సర్పంచ్లలకు శిక్షణ తరగతులు ఉంటాయి అన్నారు. చౌడపూర్ రైతువేదికలో 12 గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లకు ఉప సర్పంచ్లకు అదేవిధంగా మరికల్ రైతు వేదికలో 12 గ్రామ పంచాయతీల వార్డ్ మెంబర్లు ఉపసర్పంచ్ లకు శిక్షణ తరగతులు ఉంటాయని మండల పరిషత్ అధికారి సోమలింగం తెలిపారు. ఈ ట్రైనింగ్ లో నూతనంగా ఎన్నికైన వార్డ్ మెంబర్లు ఉప సర్పంచ్లు తప్పకుండా హాజరుకావాలని ఎంపీడీవో సోమలింగం తెలిపారు.

నేడు వార్డు సభ్యులకు శిక్షణ

జిల్లెడు చౌదరిగూడ,ఫిబ్రవరి 16,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాల వార్డు సభ్యులకు ఈ నెల 17వ తేది నుంచి 21వ తేది వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ సోమవారు తెలిపారు. మండలంలోని చేగిరెడ్డి ఘనాపూర్, చింతకుంటతాండ, చౌదరిగూడ, ధర్మతాండ, ఎదిర, ఎల్కగూడ, గాలిగూడ, గుంజల్‌పహాడ్, గుర్రంపల్లి, ఇంద్రానగర్, జాకారం, జిల్లెడు గ్రామాలకు చెందిన వార్డు సభ్యులకు శిక్షణ ఉంటుందని ఆయన తెలిఎపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 9గంటల నుంచి శిక్షణ తరగతులు ప్రారంభం అవుతాయని ఆయన తెలిఎపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి వార్డు సభ్యులు తప్పని సరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

నేటినుండి వార్డు సభ్యులకు శిక్షణా తరగతులు

పూడూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త : పూడూరు మండలం పరిధిలోని వివిధ గ్రామపంచాయతీల్లో ఇటీవల జరిగిన ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన పంచాయతీ వార్డుసభ్యులకు ఈనెల 17వతేదీ నుండి 21వతేదివరకు ఐదురోజులపాటు శిక్షణా తరగతులు నిర్వ హిస్తున్నట్లు ఎంపిడిఓ పాండు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలాన్ని మూడు భాగాలుగా విభజించి పూడూరు, చెన్‌గోముల్, పెద్ద ఉమ్మెంతాల్ గ్రామాల్లోని రైతువేదికల్లో శిక్షణా తరగతులను నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. మండలం పరిధిలోని అంగడి చిట్టంపల్లి, బాకాపూర్, చెన్‌గో ముల్, రేగడి మామిడిపల్లి, కండ్లపల్లి, తిమ్మాపూర్, మేడిపల్లి కలాన్, కుత్బుల్లాపూర్, కొత్తపల్లి మిట్టకంకల్, కడ్మూరు గ్రామాల వార్డు సభ్యులకు చెన్‌గోముల్ రైతువేదికలో శిక్షణ ఉంటుందన్నారు. పూడూరు, గొంగుపల్లి, మన్నెగూడ, ఎన్కెపల్లి, మీర్జాపూర్ , చీలాపూర్, దేవనోనిగూడ, కెరవెల్లి, సిరిగాయపల్లి, సోమన్‌గుర్తి, మేడికొండ గ్రామాల పంచాయతీ వార్డు సభ్యులు పూడూరు రైతువేదికలో హాజరు కావాలన్నారు. కంకల్ , పూడుగుర్తి , చింతల్‌పల్లి, నిజాంపేట్ మేడిపల్లి, తుర్క ఎన్కెపల్లి, మంచన్‌పల్లి, పెద్దఉమ్మెంతాల్ , గట్టుపల్లి, రాకంచెర్ల, తిర్మలాపూర్ పంచాయతీల వార్డుసభ్యులకు పెద్ద ఉమ్మెంతాల్ రైతువేదికలో శిక్షణా తరగతులు ఉంటాయని తెలిపారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

దోమ,ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: మండల పరిధిలోని కొండాయపల్లి గ్రామములో వార్ల చిన్నయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ నెత్తి ఆనందవెంకటయ్య సోమవారం నాడు మృతుని కుటుంబాన్ని పరమర్శించి మనోధైర్యాన్ని అందజేశారు. మృతుని కుటుంబానికి అంత్యక్రియల కోసం భార్యచెన్నమ్మకు 5000 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. వీరితో పాటు గ్రామములో నంది వెంకటయ్యకు 5000 వేలు అందజేశారు. ఈ కార్యక్రమములో వార్డు సభ్యులు నిమ్మలి ఆశమ్మ, మొగుల య్య, పూజ, రాములు ఆనంద్‌గౌడ్, గ్రామ బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు బాలక్రిష్ణయాదవ్, హన్మంతు, నర్సి ములు, శ్రీనివాస్‌అంజిలయ్య పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందిస్తున్న సర్పంచ్

యాగశాలలో హోమాలు చేస్తున్న వేద పండితులు

గర్భాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఆలయ చైర్మన్ వెంకటేష్,ఫౌండర్ ట్రస్టీలు

కీసరగుట్టలో శివలింగానికి అభిషేకం చేస్తున్న భక్తులు

కీసర,ఫిబ్రవరి16,ప్రభాతవార్త: కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.

ఇందులో భాగంగా సోమవారం స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం, సామూహిక అభిషేకములు (కళ్యాణమండపంలో), రుద్రస్వాహకార హోమం, ప్రదోషకాల పూజ, హరతి, మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. నగరం నుండి వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో రావడంతో కీసరగుట్ట పరిసర ప్రాంతం అంతా కిటకిటలాడింది.

స్వామివారిని దర్శించుకున్న భక్తులు నేరుగా యాగశాలలోకి వెళ్లి హోమాలను దర్శించుకున్నారు. అలాగే ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం, మున్నూరుకాపు సంఘం, వంశీరాజ్ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

స్వామివారికి నేటి పూజా కార్యక్రమాలు

కీసరగుట్టలో మహాశివరాత్రి సందర్భంగా నేడు ఉదయం 5.30 నిమిషాలకు మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, ఉదయం 7.30 నిమిషాలకు సామూహిక అభిషేకములు (కళ్యాణమండపంలో), ఉదయం 7 గంటలకు అన్నాభిషేకం, సాయంత్రం 7 గంటలకు ప్రదోషకాల పూజ , హరతి, మంత్రపుష్పం, రాత్రి 8 గంటలకు వసంతోత్సవం , పుష్పయాగము తదితర పూజలు నిర్వహించనున్నారు.

పెద్దేముల్‌లో శివపార్వతుల కళ్యాణానికి హాజరైన భక్తులు

పెద్దేముల్‌లో లింగాకారంలో దీపోత్సవం

తొమ్మిది రేకులలో శివపార్వతి కళ్యాణంలో పాల్గొన్న సర్పంచ్ జీస కవితా కరుణాకర్ రెడ్డి ,భక్తులు

-శివపార్వతుల కళ్యాణానికి పోటెత్తిన భక్తజనం

పెద్దేముల్, పిబ్రవరి 16, ప్రభాతవార్త: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్దేముల్ మండల కేంద్రంలోని శంభులింగేశ్వర దేవాలయంలో ఆలయ ధర్మకర్త నరేష్‌రెడ్డి అధ్వర్యంలో శివపార్వతుల కల్యాణాన్ని ఆదివారం అర్ధరాత్రి గం,12:44 నిమిషాలకు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో దీపోత్సవాన్ని లింగాకారంలో సర్వాంగ సుందరంగా నిర్వహించారు. శివపార్వతుల కల్యాణాన్ని కనులారా వీక్షించేందుకు భక్తులు పెద్దఎత్తున హాజరయ్యారు. కల్యాణంలో పాల్గొన్న భక్తులు రాత్రంతా జాగారం చేస్తు తన్మయత్వం పొందారు. హరహర మహాదేవ శంభో శంకర అంటు నినాదాలు చేయడంతోశివనామ స్మరణతో ఆలయ పరిసరాలు మారుమోగాయి. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త నరేష్‌రెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం ప్రజలందరికి శాంతి, సౌభాగ్యం, ఆయు:రారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. శివయ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామపెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

తొమ్మిది రేకులలో ...

కేశంపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: కేశంపేట మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామంలో గ్రామ సర్పంచ్ బీస కవితా కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం కన్నుల పండువగా భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిపించారు . ఈ సందర్భంగా కవితా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ శివపార్వతుల కళ్యాణం జరిపించడం మా పూర్వజన్మ సుకృతం అని, ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలని ఆ శివపార్వతుల ఆశీస్సులు గ్రామ ప్రజల అందరిపై ఉండి పంటలు సమృద్ధిగా పండి అందరూ సుఖశాంతులతో ఉండాలని కొనియాడినారు. ఈ కార్యక్రమంలో పూజారి వెంకటేశ్వర శర్మ అన్నదాతలు పుట్నాల బేబీ మహాలింగం, ఉప సర్పంచ్ రవి నాయక్ ,మాజీ ఎంపీటీసీ గుత్తి రంగయ్య, మాజీ సర్పంచ్ పోగుల భీమయ్య, నరసింహారెడ్డి, బాలరాజ్ గౌడ్, వెంకట్ రెడ్డి, గుత్తి శేఖర్, లాలమోని చంద్రయ్య, వార్డు మెంబర్స్ లచ్చిరాం ,గుత్తి చంద్రయ్య, పోగుల నరేష్, నర్సింలు, వసంత, ప్రేమలత, సంతోష, నరేందర్ రెడ్డి ,శ్రీరాములు, శివ స్వాములు, మహిళలు కృష్ణవేణి, కరుణ, జయప్రద, రజిత, పావని, విజయలక్ష్మి, శోభ, స్వాతి, పుష్పమ్మ, తదితరులు పాల్గొన్నారు .

శివపార్వతుల ఉత్సవ విగ్రహాలతో శోభాయాత్ర

కొందుర్గు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: మహాశివరాత్రి పురస్కరించుకొని నిర్వహించిన కళ్యాణోత్సవం రంగ రంగ వైభవంగా జరిగింది.

సోమవారం నాడు మండల కేంద్రంలోని ఉమామహేశ్వర దేవాలయ ప్రాంగణంలో శివపార్వతుల కల్యాణోత్సవంను గ్రామస్తులు సామూహికంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు జంగం రాజేశ్వర స్వామి, జంగం రవి పంతులులు కలిసి కల్యాణోత్సవంను పచ్చని పందిరిలో వేదమంత్రాల మధ్య నిర్వహించారు. ఈ కళ్యాణంలో కందకముల లక్ష్మయ్య గౌడ్, బోయ నర్సింలు, కొమ్మరబండ శ్రీశైలం, బోయ నర్సింలు, సీనియర్ పాత్రికేయులు కందుముల కృష్ణయ్య గౌడ్‌ల దంపతులు పాల్గొని పెళ్లి పెద్దలుగా కళ్యాణం కార్యక్రమం చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. సాయంత్రం మండల కేంద్రంలో శివపార్వతుల ఉత్సాహ విగ్రహాలతో శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భజన భక్తులు యువకులు మహిళలు పాల్గొన్నారు.

రావిర్యాలలో శఖటోత్సవం

జిల్లెడు చౌదరిగూడ,ఫిబ్రవరి 16,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని రావిర్యాల శ్రీ సోమలింగేశ్వరస్వామి దేవాలయం వద్ద సోమవారం శఖటోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఎండ్లబండ్ల, వాహనాలు సోమలింగేశ్వరస్వామి దేవాలయం చుట్టు ప్రదక్షణలు చేశారు. ప్రతి సంవత్సరం మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని దేవాలయంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఇందులో భాగంగానే శఖటోత్సవం కార్యక్రమాన్ని జరుపుకుంటున్నట్లు వారు పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

శఖటోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు

ఘట్‌కేసర్ శివారెడ్డిగూడలో స్వామి అఖండజ్యోతి యాత్రకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

శ్రీలక్ష్మినరసింహాస్వామి 32వ అఖండజ్యోతి యాత్ర

-ఘట్‌కేసర్‌లో ఘన స్వాగతం

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మినరసింహాస్వామి 32వ అఖండ జ్యోతి యాత్రకు సోమవారం సాయంత్రం ఘట్‌కేసర్‌లో ఘనంగా స్వాగతం పలికారు. ఈనెల 15న మహాశివరాత్రి సందర్భంగా హైదరాబాద్ బర్కత్‌పురలోని యాదగిరిభవన్ నుండి బయలుదేరిన స్వామి శోభాయాత్ర 18న యాదగిరిగుట్టకు చేరుకోనుంది. రథంపై పన్నెండు అడుగుల ఎత్తులో స్వామి, అమ్మవార్ల ప్రతిమలను పూలతో దేదీప్యమానంగా దీపకాంతులతో, సర్వాంగసుందరంగా అలంకరించిన దివ్య పుష్పరథంపై ఊరేగిస్తున్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలోని దండ్లగడ్డ ప్రసన్నవీరాంజనేయమల్లిఖార్జునస్వామి దేవాలయం వద్ద యాత్రకు స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా, బస్‌టెర్మినల్ మీదుగా ధర్మశాల వద్దకు వెళ్లి యాత్ర నిర్వహకులు మారం లక్ష్మారెడ్డి నివాసంలో బస చేశారు. అఖండ జ్యోతి యాత్ర ఉత్సవ కమిటీ చైర్మన్ సద్ది వెంకటరెడ్డి, సహాయ కార్యదర్శులు మారం లక్ష్మారెడ్డి, పాటి మహిపాల్‌రెడ్డి, బచ్చు నగేశ్‌కుమార్‌గుప్తలు యాత్ర నిర్వహణను పర్యవేక్షిస్తున్నారు. మంగళవారం ఉదయం దేవాలయం నుంచి ప్రారంభం కానున్నయాత్ర అర్చకుల వేదమంత్రాలు, శ్రీసూక్త పారాయణంతో రహదారిపై సాగనుంది. మహిళలు మంగళనీరజనాలు అర్పిస్తూ కొబ్బరికాయలు కొట్టి దర్శించుకోగా వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. బ్యాండ్ మేళాలతో జైనరసింహస్వామి అంటూ భక్తులు రథం ముందు కదిలారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, ఘట్‌కేసర్ ఎస్ఐ బి.ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసిలు రేసు లక్ష్మారెడ్డి, చిల్కూరి గోపాల్‌రెడ్డి, దీకొండ రఘు, మాజీ కౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డి, బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు గడీల సంజీవరెడ్డి, గడీల రాంచంద్రారెడ్డి, నాయకులు చందుపట్ల లక్ష్మారెడ్డి, బొక్క సత్తిరెడ్డి, చందుపట్ల నర్సింహ్మారెడ్డి, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి జాగరణ

స్వామివారి పల్లకిసేవలో పాల్గొన్న భక్తులు

కొడంగల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీమహాదేవుని ఆలయం, గాడిబాయి శివాలయాల్లో మహాశిరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం రాత్రి నుండి సోమవారం తెల్లవారుజాము వరకు జాగరణలో భాగంగా ఆలయ భజన మండలి అధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, భజనలు చేస్తు స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీమహాదేవుని ఆలయంలో శనివారం రాత్రి 9 గంటల నుండి 11 గంటల వరకు (మాసశివరాత్రి) మహాశిరాత్రి సందర్భంగా లింగాష్టక పారాయణం అనంతరం భజన కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి 12 గంటలకు లింగోద్భవ సమయాన్ని పురస్క రించుకొని శివస్వాములు శివలింగానికి భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా పాలు, పెరుగు, తేనే, నెయ్యి, చకెక్కర, పండ్లు పంచామృతాభిషేకం, అనంతరం విభూతి, గంధం, కుంకుమ, పూలు, బిల్వదళాలను వీటిలో కలుపుతూ శివలింగానికి అభిషేకం నిర్వహించారు. నైవేద్యం సమర్పిస్తు స్వామివారిని దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం శ్రీమహాదేవుని ఆలయ భజన మండలి అద్వర్యంలో స్వామివారి పల్లకి సేవ నిర్వహించారు. పల్లకి సేవ ముందు భజన మండలి భక్తుల అద్వర్యంలో ఖడ్గాలు వేస్తు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం పురోహితులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

అగ్నిగుండాలు..అన్నప్రసాద వితరణ

ఎదులాబాద్ అగ్నిగుండాల మీదుగా దాటుతున్న శివభక్తులు, అన్నప్రసాదం అందిస్తున్న శంకరప్ప తదితరులు

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్‌లో అగ్నిగుండాల కార్యక్రమం భక్తితో జరిగింది. శ్రీభ్రమరాంబికామల్లిఖార్జునస్వామి దేవాలయంలో సోమవారం ఉదయం ఏర్పాటు చేసిన అగ్నిగుండాలపై పలువురు శివభక్తులు నడిచారు. భక్తితో ఓంనమశివాయ అంటూ నిప్పులను దాటుకుంటూ వచ్చారు. మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించిన అగ్నిగుండాల కార్యక్రమంలో భక్తి, పారవశంతో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు.

దేవాలయ ధర్మకర్త కంట్లం గౌరీశంకర్ ఆధ్వర్యంలో శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు. స్థానికులు పెద్ద సంఖ్యలో వచ్చి ఆలయంలో స్వామి, అమ్మవార్లను దర్శించుకొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈకార్య క్రమంలోఆలయ ధర్మకర్తలు శంకరప్ప, శివకుమార్, చెన్నప్ప, ప్రదీప్, ఓంప్రకాష్, నరేశ్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎదులాబాద్‌లో విశ్వశాంతి యాగం నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా 15వ విశ్వశాంతియాగము

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్‌లోని శ్రీభ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి దేవాలయంలో 15వ విశ్వశాంతియాగం ఘనంగా నిర్వహించారు. ఆలయ యజ్ఞ నిర్వహణకర్త కంట్లం గౌరీశంకర్ ఆధ్వర్యంలో ప్రతినెల మాసశివరాత్రి రోజున లోకకళ్యాణార్థం విశ్వశాంతియాగం నిర్వహిస్తున్నారు. ఆలయ ఆవరణలోని విష్ణువినాయక కళ్యాణ మండపంలో ఆదివారం మాహశివరాత్రి సందర్భంగా స్వామికి అభిషేక పూజలు చేసి విశ్వశాంతి యజ్ఞం నిర్వహించారు.

నలుగురు దంపతులు కంట్లం గౌరీశంకర్, సాల్వేరు పాండు, ఒంప్రకాష్ యజ్ఞంలో పాల్గొన్నారు. అర్చకులు శ్యామ్‌కుమార్ మంత్రోచ్చారణాల మధ్య విశ్వశాంతిహోమం జరిపారు. ఆలయ ప్రాంగణంలో త్వరలో 21 అడుగుల ఎత్తైన శ్రీవీరహనుమాన్ నల్లరాతి విగ్రహ ప్రతిష్టాపన చేయనున్నామని దాతలు సహకరించాలని ధర్మకర్త కంట్లం గౌరీశంకర్ కోరారు.